**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తొవ్వ దినపత్రిక లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

జిల్లా బ్యూరో చీఫ్‌లు | జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు

నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు | మండల రిపోర్టర్లు

సంప్రదించవలసిన ఫోన్ నెంబరు :

8328649322, 9398236146.



# తొవ్వ

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి


## కేసీఆర్ దేవుడైతే.. దెయ్యం ఎవరు?

**కోవర్టులెవరు.. కుట్రదారులెవరు?**

**కవితకు ప్రశ్నలు సంధించిన ఆది శ్రీనివాస్**

**హైదరాబాద్, మే 23:** కేసీఆర్ దేవుడు అయితే దెయ్యం ఎవరంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రశ్నించారు. తన లేఖను ఎవరో బయటకు లీక్ చేశారంటూ విమానాశ్రయంలో కవిత చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. ఆమెకు 11 ప్రశ్నలు సంధిస్తూ.. శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. 'కవిత గారు.. మీ లేఖను లీక్ చేసిందెవరు.. కేసీఆర్ దేవుడైతే దెయ్యం ఎవరు.. కేసీఆర్ పక్కనున్న కోవర్టులెవరు.. బీఆర్ఎస్‌లో మీపైన కుట్ర చేస్తున్నదెవరు.. సొంత తండ్రిని కలిసి మాట్లాడకుండా లేఖ ఎందుకు రాయాల్సి వచ్చింది..


సంపుటి : 1 | సంచిక : 292 | శనివారం 24-05-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 2 | వెల : 5 రూ/.


## భారత్‌తో రూ.180 కోట్ల రక్షణ ఒప్పందం రద్దు

**బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ నిర్ణయం**




కోల్‌కతా, మే 23: భారత్‌తో దౌత్య సంబంధాలు నానాటికీ దిగజారుతున్న వేళ ఇరు దేశాల మధ్య దూరాన్ని పెంచే విధంగా బంగ్లాదేశ్ మరో నిర్ణయం తీసుకుంది. కోల్‌కతాకు చెందిన ప్రభుత్వ రంగ నౌకా నిర్మాణ సంస్థతో రూ.180.25 కోట్ల విలువైన భారీ ఒప్పందాన్ని బంగ్లాలోని తాత్కాలిక ప్రభుత్వం రద్దు చేసుకుంది. ఈ మేరకు భారత రక్షణ శాఖ పరిధిలో పనిచేసే గార్డెన్ రీచ్ షిప్‌బిల్డర్స్ అండ్ ఇంజనీర్స్ లిమిటెడ్ (జీఆర్ఎసఈ) తాజాగా స్టాక్ ఎక్స్ఛేంజీకి సమాచారం ఇచ్చింది. పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ బంగ్లాదేశ్ ప్రభుత్వం తమకు ఇచ్చిన ఆర్డర్‌ను రద్దు చేసుకున్నట్లు తెలిపింది. సముద్రంలో ఓడలను లాక్కెళ్లడానికి, మునిగిపోయిన పడవలను వెలికి తీసే ఆపరేషన్లలో వినియోగించే అధునాతన టగ్ బోట్ల నిర్మాణం కోసం జీఆర్ఎసఈతో బంగ్లా ఒప్పందం చేసుకుంది.

## తెలంగాణలో 3 కొత్త కేంద్ర సంస్థలు

**అంతర్జాతీయ స్థాయి మిల్లెట్స్ పరిశోధన కేంద్రం.. కవచ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్**

**జాతీయ నైపుణ్య శిక్షణ కేంద్రం కూడా**

**కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**



**హైదరాబాద్, మే 23:** తెలంగాణలో కేంద్ర ప్రభుత్వం మూడు కొత్త సంస్థలను ఏర్పాటు చేయబోతోందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఇక్కడ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన.. 2014 నుంచి రాష్ట్రానికి కొత్తగా పలు కేంద్ర సంస్థలు వచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. కొత్తగా ఏర్పాటు చేయబోతున్న మూడు కేంద్ర సంస్థల గురించి వెల్లడించారు. మిల్లెట్స్ ప్రాధాన్యాన్ని పెంచే క్రమంలో భాగంగా మోదీ సర్కారు తెలంగాణలో అంతర్జాతీయ స్థాయి మిల్లెట్స్ పరిశోధన కేంద్రాన్ని మంజూరు చేసిందని తెలిపారు. రూ.250 కోట్లతో 'గ్లోబల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఆన్ మిల్లెట్స్'ను కేంద్ర వ్యవసాయ శాఖ హైదరాబాద్‌లో ఏర్పాటు చేయనుందని ఆయన పేర్కొన్నారు. అలాగే.. సికింద్రాబాద్ నియోజకవర్గంలో 'కవచ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'ను ప్రారంభం కానుందని.. జాతీయ నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని (నేషనల్ స్కిల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌ను) కూడా కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయనుందని కిషన్‌రెడ్డి వివరించారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రియల్ ఎస్టేట్ వ్యాపారుల దగ్గర నుంచి, పరిశ్రమల నుంచి 'ట్రిపుల్ ఆర్ ట్యాక్స్' పేరిట భారీ వసూళ్లు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు.

# మోదీని ఎన్నిసార్లయినా కలుస్తా

## రాష్ట్రాభివృద్ధికి సహకారం తప్పక తీసుకుంటా

- ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు - ప్రతిపక్ష పదవి ఫామ్‌హౌసలో పడుకోవడానికి కాదు - అసెంబ్లీకి హాజరై తప్పొప్పులు చెబితే దిద్దుకుంటాం
- మహిళలకు ఈ ఏడాది 21 వేల కోట్ల రుణాలు - అదానీ, అంబానీలతో పోటీపడి వ్యాపారం చేయాలి
- 5612 నిమ్జ్ నిర్వాసితులకు ఇందిరమ్మ ఇండ్లు - పట్టాలిప్పించే బాధ్యత జగ్గారెడ్డికి అప్పగిస్తున్నా
- 450 ఎకరాల్లో హ్యుందాయ్ కార్ల కంపెనీ - జహీరాబాద్ బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి





**సంగారెడ్డి, మే 23:** ఎన్నికల సమయంలోనే రాజకీయాలు మాట్లాడతానని, ఆ తర్వాత అందరినీ కలుపుకొని రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే తన పని అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర అభివృద్ధి విషయంలో కేంద్ర ప్రభుత్వ సహకారం తీసుకుంటానని చెప్పారు. నిధుల కోసం ప్రధాని నరేంద్రమోదీని ఎన్నిసార్లయినా కలుస్తానని, రావాల్సిన నిధులు తెచ్చుకుంటామని స్పష్టం చేశారు. చెరువు మీద అలిగితే ఏమవుతుందో తెలుసునని, గత ముఖ్యమంత్రి చెరువు మీద అలిగి ఫామ్‌హౌసలో పడుకుంటే ఏమైందో అందరూ చూశారని వ్యాఖ్యానించారు. అందుకే సోనియా, రాహుల్, ఖర్గే సూచనలు పాటిస్తూ రాష్ట్ర ఆదాయాన్ని పెంచేలా ప్రయత్నిస్తున్నానన్నారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి, కేంద్రీయ విద్యాలయం, నిమ్జ్ ఫోర్ లేన్ రహదారితోపాటు, బసవేశ్వర విగ్రహాన్ని సీఎం ప్రారంభించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఇండస్ట్రీలు, ఫార్మా, ఐటీ రంగాల్లో ప్రగతి సాధించాల్సి ఉందన్నారు. ఆదాయం పెంచాలి.. పేదలకు పంచాలి అనే సంక్షేమ నినాదంతో ముందుకెళ్తున్నామని చెప్పారు. రాష్ట్రానికి ముఖ్యమంత్రిననే అహంభావం తనకు ఏమాత్రం లేదని రేవంత్ అన్నారు. ఎప్పటిలాగే పేదోడు, పెద్దోడు అనే తేడా లేకుండా ఎవరినైనా కలుస్తున్నానన్నారు. జడ్పీటీసీగా, ఎమ్మెల్సీగా, రెండుసార్లు ఎమ్మెల్యేగా, ఓసారి ఎంపీగా 20 ఏళ్లపాటు రాజకీయంలో ఉన్నా.. గతంలో ఏనాడూ అధికారంలో లేనని, అయినా ప్రజల్లో ఉన్నందునే ఈరోజు ముఖ్యమంత్రిగా అందరి ముందుకు వచ్చానని పేర్కొన్నారు. ప్రతిపక్షంలోనూ, అధికార పక్షంలోనూ ఒక్కరోజు కూడా సెలవు తీసుకోలేదని తెలిపారు. ప్రశ్నించే గొంతుకగా ఉండాల్సిన ప్రతిపక్ష నేత ఫాంహౌసలో పడుకుంటారా? అధికారం ఉంటేనే అసెంబ్లీలో అడుగుపెడతారా? అని సీఎం రేవంత్ ప్రశ్నించారు. శాసనసభకు వచ్చి ఆయన అనుభవంతో తమ తప్పొప్పులు చెబితే సరిదిద్దుకుంటామని అన్నారు. ఈ ఏడాది రాష్ట్రంలోని మహిళా సంఘాలకు రూ.21 వేల కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు ఇవ్వనున్నట్లు సీఎం ప్రకటించారు. ఈ నిధులతో అదానీ, అంబానీలతో పోటీపడేలా ఆడబిడ్డలు వ్యాపారం చేయాలని ఆకాంక్షించారు. మెదక్ అంటేనే ఇందిరమ్మ అని, ఆమె మెదక్ ఎంపీగా గెలిచి ప్రధానమంత్రి అయ్యారని రేవంత్ గుర్తు చేశారు. బీడీఎల్, బీహెచ్ఈఎల్, ఇక్రిశాట్ సంస్థలు ఇందిరమ్మ చొరవతోనే ఏర్పాటయ్యాయన్నారు. కాగా, జహీరాబాద్ ప్రాంతంలోని నిమ్జ్ పారిశ్రామిక కారిడార్‌లో 450 ఎకరాలను హ్యుందాయ్ కార్ల పరిశ్రమకు కేటాయించినట్లు సీఎం వెల్లడించారు. హ్యుందాయ్ పరిశ్రమతో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ ప్రాంతంలో చెరుకు పండించే రైతులు ఒక సహకార సంఘంగా ఏర్పాటైతే వారి కోసం 100 ఎకరాలను కేటాయిస్తామని అన్నారు. చక్కెర పరిశ్రమను వారి ఆధ్వర్యంలో అద్భుతంగా నిర్వహించుకోవచ్చని సూచించారు. ఇక దేశంలోనే నంబర్‌వన్ రాష్ట్రంగా తెలంగాణను తీర్చదిద్దడమే కాకుండా న్యూయార్క్, టోక్యో నగరాలతో పోటీపడే విధంగా హైదరాబాద్ మారుతుందని చెప్పారు. మంజీరా జలాలతో హైదరాబాద్ దాహార్తిని తీరుస్తున్న సింగూరు రిజర్వాయర్‌ను ఎకో టూరిజంగా అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. వార్డుమెంబరు నుంచి పార్లమెంటు మెంబరు వరకు కాంగ్రెస్ కార్యకర్తలను గెలిపించుకోవడానికి తన శాయశక్తులా కష్టపడతానన్నారు. కాగా, జహీరాబాద్‌లో బసవేశ్వర విగ్రహాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బసవేశ్వరుడు గొప్ప నాయకుడని, సమాజంలో అణచివేతకు గురైన బలహీనవర్గాల తరఫున నిలబడ్డాడని కొనియాడారు. ఆ రోజుల్లో అనుభవ మంటపాలను ఏర్పాటు చేసి ప్రజల సమస్యలు పరిష్కరించేవారని తెలిపారు. ఆ అనుభవ మంటపాల ఆధారంగానే నేడు అసెంబ్లీ పార్లమెంటులో సమస్యల పరిష్కారం కోసం మాట్లాడుతున్నామని చెప్పారు.

## కుల సర్వే జరిపించడం నాకు గర్వకారణం

**కేసీఆర్ నియంత.. రేవంత్ ప్రజాస్వామికవాది**

**బీఆర్ఎస్ ముక్కలవడం ఖాయం: మహేశ్‌గౌడ్**

**నెలాఖరులోపు పీసీసీ కార్యవర్గం**

**రెండు నెలాల్లో మండల, జిల్లా అధ్యక్షుల నియామకం: మహేశ్‌గౌడ్**



**న్యూఢిల్లీ, మే 23:** టీపీసీసీ అధ్యక్షుడిగా తన ఏడు నెలల పదవీకాలంలో అత్యంత సంతృప్తికర అంశం కుల సర్వే అని మహేశ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. తెలంగాణలో చేసిన కుల సర్వే దేశానికే ఆదర్శంగా నిలవడం, బీసీలు కాంగ్రెస్ వైపు మొగ్గ చూపుతుండటంతో ప్రధాని మోదీ సైతం కలవరపడి దేశవ్యాప్తంగా కులగణన జరిపిస్తామని ప్రకటించారని చెప్పారు. ఇందుకు తాను గర్వపడుతున్నానని పేర్కొన్నారు. నిజానికి ఆర్ఎసఎస్ కులగణనను వ్యతిరేకించిందన్న విషయాన్ని గుర్తు చేశారు. రాహుల్ గాంధీ సమక్షంలో కులగణనపై ఇతర రాష్ట్రాల నేతలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చే అవకాశాన్ని తనకు ఇచ్చారని తెలిపారు. శనివారం తన జన్మదినం సందర్భంగా ఢిల్లీలో ఆంధ్రజ్యోతి ప్రతినిధికి మహేశ్‌గౌడ్ ప్రత్యేకంగా ఇంటర్వ్యూ ఇచ్చారు. అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రకటించిన బీసీ డిక్లరేషన్‌లో.. రేవంత్‌రెడ్డి పీసీసీ అ?ధ్యక్షుడిగా, తాను కార్యనిర్వాహక అధ్యక్షుడిగా కులగణన, బీసీలకు 42శాతం రిజర్వేషన్ వాగ్దానం చేశామని, ఆరు గ్యారంటీలను ప్రకటించామని.. కాంగ్రెస్ అధికా రంలోకి వచ్చేందుకు కారణమయ్యాయని చెప్పారు. ఆ హామీలన్నీ నెరవేర్చడంతో దేశమంతా తెలంగాణ వైపు చూస్తోందన్నారు. రేవంత్ రెడ్డి వర్గానికి చెందినప్పటికీ రాష్ట్రంలో బీసీలు కాంగ్రెసకు సానుకూలంగా మారేందుకు తోడ్పడ్డారని.. సోనియా, రాహుల్ వాగ్దానాలు, రేవంత్ ఆకర్షణ కాంగ్రెసను గెలిపించాయని పేర్కొన్నారు. గత ఏడు నెలుగా పార్టీ, ప్రభుత్వం చక్కటి సమన్వయంతో పనిచేశాయని, అందువల్లే ప్రజల్లో ప్రభావం చూపించగలిగామని మహేశ్‌కుమార్ గౌడ్ చెప్పారు.

## నేడు 10వ నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం..

**అన్ని రాష్ట్రాల సీఎంలకు ఆహ్వానం..**



నేడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన నీతి ఆయోగ్ 10వ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం (%చీ×ు×ాఖఎశీస్త్ర 10ష్ట్ర జశీబఅషఱశ్రీ వీవవ్‌ఱఅస్త్ర%) జరగనుంది. ఈ సమావేశం 'వికసిత రాజ్యం కోసం వికసిత భారత్‌ఏ2047' అనే ఇతివృత్తంతో నిర్వహించబడుతుందని కేంద్ర ప్రభుత్వం ఓ ప్రకటనలో తెలిపింది. ఈ సమావేశంలో దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ముఖ్యమంత్రులు సభ్యులుగా ఉంటారు. 'ఆపరేషన్ సిందూర్' తర్వాత మొదటిసారిగా ఈ భేటీ జరగనుండటం విశేషం. ఇది దేశ అభివృద్ధి లక్ష్యాలకు కొత్త ఊపును ఇవ్వనుంది. వికసిత రాజ్యం కోసం వికసిత భారత్ అనే భావన రాష్ట్రాలు జాతీయ ప్రాధాన్యతలు, స్థానిక వాస్తవాలకు అనుగుణంగా దీర్ఘకాలిక, సమగ్రమైన దార్శనిక పత్రాలను రూపొందించాలని పిలుపునిస్తుంది. ఈ దార్శనిక పత్రాలు కాలపరిమిత లక్ష్యాలను కలిగి ఉండాలని, అవి రాష్ట్రాల భౌగోళిక, జనాభా పరమైన ప్రత్యేకతలను సద్వినియోగం చేసుకోవాలని నీతి ఆయోగ్ సూచించింది. మానవ వనరుల అభివృద్ధి, ఆర్థిక వృద్ధి, సుస్థిరత, సాంకేతికత, పాలన సంస్కరణలపై దృష్టి కేంద్రీకరించడం ద్వారా రాష్ట్రాలు ఈ లక్ష్యాలను సాధించగలవని ప్రకటనలో తెలిపింది. ఈ సమావేశంలో డేటా ఆధారిత ప్రక్రియలు, ఫలిత ఆధారిత మార్పును ప్రోత్సహించే చర్చలు జరగనున్నాయి. ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్లు, సమాచార సాంకేతికత (ఐసీటీ) ఆధారిత మాధ్యమాలు, పర్యవేక్షణ, మదింపు విభాగాల ద్వారా జవాబుదారీతనం వంటివి ఈ విధానంలో కీలకమైన అంశాలుగా ఉన్నాయి. ఈ చర్యలు రాష్ట్రాలు తమ అభివృద్ధి పథకాలను సమర్థవంతంగా అమలు చేయడానికి సహాయపడతాయని నీతి ఆయోగ్ అభిప్రాయపడింది. ఈ సమావేశంలో వ్యవస్థాపకతను ప్రోత్సహించడం, నైపుణ్య అభివృద్ధిని మెరుగుపరచడం, స్థిరమైన ఉపాధి అవకాశాలను సృష్టించడం వంటి అంశాలపై కూడా చర్చించనున్నారు. దేశవ్యాప్తంగా యువతకు నైపుణ్య శిక్షణ అందించడం, వ్యాపారవేత్తలకు అనుకూలమైన వాతావరణం కల్పించడం, ఉద్యోగ అవకాశాలను పెంచడం వంటి వ్యూహాలు ఈ సమావేశంలో ప్రధాన చర్చా అంశాలుగా ఉంటాయి. రాష్ట్రాలు తమ ప్రత్యేక బలాలను ఉపయోగించుకుని, ఈ లక్ష్యాలను సాధించేందుకు సమర్థవంతమైన విధానాలను రూపొందించాలని నీతి ఆయోగ్ సూచించింది.నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం, కేంద్రం, రాష్ట్రాల/కేంద్రపాలిత ప్రాంతాల మధ్య సమన్వయాన్ని పెంచే ఒక వేదికగా పనిచేస్తుంది. దేశం ఎదుర్కొంటున్న అభివృద్ధి సవాళ్లను పరిష్కరించడానికి, భారతదేశాన్ని వికసిత దేశంగా మార్చడానికి రాష్ట్రాలు ప్రధాన భాగస్వాములుగా ఉండాలని ఈ సమావేశం లక్ష్యంగా పెట్టుకుంది. సమగ్రమైన, సుస్థిరమైన అభివృద్ధి కోసం కేంద్ర రాష్ట్ర సహకారం అత్యంత కీలకమని నీతి ఆయోగ్ ప్రకటనలో వెల్లడించింది.

## మన విదేశాంగ విధానం కుప్పకూలింది: రాహుల్



**న్యూఢిల్లీ, మే 23:** కేంద్ర మంత్రి జైశంకర్ తీరుతో మన విదేశాంగ విధానం కుప్పకూలిపోయిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దుయ్యబట్టారు. పృథ్వీరాజ్ సింగ్ చౌహాన్‌కు వ్యతిరేకంగా మహమ్మద్ ఘోరీతో చేతులు కలిపిన రాజపుత్ ప్రభువు జైచంద్ పేరు ధ్వనించేలా జైశంకర్‌ను 'జై చంద్ జై శంకర్– జేజే' అని సంబోధిస్తూ ఆయనపై రాహుల్ ప్రశ్నల వర్షం కురిపించారు. "పాకిస్థాన్ చర్యలను ఖండిస్తూ ఎందుకని ఒక్క దేశమూ మన వెనుక నిలబడలేదు?" అంటూ నిలదీశారు. "ఉగ్రవాదంపై పాక్ ప్రకటనను ఎలా విశ్వసించారు? భారత ప్రయోజనాలను ఎందుకని ట్రంప్‌కు ఫణం పెట్టారు? కెమెరాల ఎదుట మాత్రమే ఎందుకని మీ రక్తం పొంగుతుంది? వట్టి ప్రసంగాలు కట్టిపెట్టి ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పండి" అని రాహుల్ డిమాండ్ చేశారు.

## కాళేశ్వరంలో నవరత్న మాల హారతి!

**ఏకాదశి సందర్భంగా కాశీ వేదపండితుల నిర్వహణ**

**9వ రోజు సరస్వతి పుష్కరాలకు 1.30 లక్షల మంది భక్తులు**



**భూపాలపల్లి, మే 23:** కాళేశ్వరం త్రివేణి సంగమంలో జరుగుతున్న సరస్వతి నది పుష్కరాలకు శుక్రవారం భక్తులు పోటెత్తారు. ఏకాదశి కావడంతో కాశీ నుంచి వచ్చిన వేద పండితులు కాళేశ్వర ముక్తీశ్వరాలయంలో ప్రత్యేకంగా నవరత్న మాల హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. హంపి పీఠాధిపతి విరుపాక్ష విద్యారణ్య స్వామీజీ 9వ రోజు పుష్కర కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరై సరస్వతి నదిలో పుణ్యస్నానం చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. శుక్రవారం 1.3 లక్షల మంది భక్తులు తరలిచ్చి పుణ్యస్నానాలు చేశారు. వర్షంతో వాహనాలు బురదలో దిగబడే ప్రమాదం ఉండటంతో అన్నారం క్రాస్ నుంచి పూస్కుపల్లి మీదుగా ప్రైవేటు వాహనాలను కాళేశ్వరం పార్కింగ్ స్థలాలకు మళ్లించారు. ఉదయం దాదాపు రెండు గంటల పాటు పుస్కుపల్లి వద్ద ట్రాఫిక్ జామ్ ఏర్పడినా అధికారులు స్పందించి క్రమబద్ధీకరించారు.

## టిఎస్ఎంఎస్ బుధరావుపేటలో ఉపాధ్యాయుల ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం

### ఉపాధ్యాయులకు తక్కువ నాణ్యతతో టి, స్నాక్స్, భోజన వసతి

**కల్పిస్తున్న కోర్స్ కోఆర్డినేటర్ ఎంఈఓ శ్రీదేవి**



**తొవ్వ,ప్రతినిధి , ఖానాపూర్ మే 23:**
ప్రభుత్వ పాఠశాలలు బలోపేతంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఖానాపూర్ మండల ఉపాధ్యాయులకు టి ఎస్ ఎం ఎస్ ముదిరావుపేటలో ఐదు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా ఉపాధ్యాయుల శిక్షణ, భోజన వసతి సదుపాయాల కొరకు ఒక ఉపాధ్యాయునికి 200 రూపాయలు ప్రభుత్వం కేటాయించింది. ఈ శిక్షణ సెంటర్లో 60 మంది ఉపాధ్యాయులు, 10 మందిఆర్పీలు, 10 మంది ఎంఆర్సి స్టాప్ పాల్గొంటున్నారు. ఈ శిక్షణలో టి, స్నాక్స్, భోజనం కొరకు 60 వేల నుండి 80 వేల రూపాయలు ప్రభుత్వం కేటాయించింది. దీనిలో టి, స్నాక్స్, భోజనం తక్కువ నాణ్యతతో అది కూడా ఒకే పూట అందజేశారు. మొదటి రోజు నుండి నాసిరకం భోజనం పెట్టారు. అన్నింటిలో నాణ్యత లోపంతొ ఉపాధ్యాయులకు అందిస్తున్నారు. దీనికి కోర్స్ కోఆర్డినేటర్ గా వ్యవహరిస్తున్న స్థానిక ఎంఈఓ శ్రీదేవి వ్యవహరిస్తున్నారు. వచ్చిన డబ్బులలో ఉపాధ్యాయ అవసరాల కమిటీ మరియు ఫుడ్ కమిటీ వేసి ఖర్చు చేయాలి. అలాంటివి ఏమి చేయకుండా తక్కువ నాణ్యతతో కూడిన భోజనం అందిస్తున్నారని ఉపాధ్యాయులు వాపోతున్నారు. వారు ఎన్నిసార్లు చెప్పిన మార్పు లేదని చెప్తున్నారు. భోజనం 100 రూపాయలు, టి, స్నాక్స్ 25 రూపాయలు ఖర్చు పెడుతున్నారు. మొత్తం రోజుకు ఒక్కో ఉపాధ్యాయునికి 130 రూపాయలు మాత్రమే ఖర్చు పెడుతున్నారు. వీటన్నిటిని గుత్తాగా మాట్లాడుకుని ఉపాధ్యాయుల ట్రైనింగ్ డబ్బులు చేతివాటం ప్రదర్శిస్తున్నారని తెలిపారు. ఇది ఉపాధ్యాయుల శిక్షణ కొరకు కాదు, కోర్స్ కోఆర్డినేటర్ల జేబులు నింపడానికి అన్నిట్లో శిక్షణను నిర్వహిస్తున్నారు. కావున జిల్లా, రాష్ట్ర విద్యాశాఖ అధికారులు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమాన్ని అబాసు పాలయాల కోర్సు సమన్వయకర్త వ్యవహరిస్తున్నారు. కావున తగు చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులు కోరుతున్నాను.

## కల్తీ విత్తనాలను అరికట్టాలి

**తెలంగాణ రైతు కూలీ సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఈర్ల. పైడి**



**తొవ్వప్రతినిధి, నర్సంపేట, మే23:**
తెలంగాణ రైతు కూలీ సంఘం వరంగల్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా కలెక్టర్ కు కల్తీ విత్తనాలు అరికట్టాలని, బ్లాక్ మార్కెట్లో విత్తనాలు అమ్ముతున్న వ్యాపారులపై చట్టపరమైన చర్యలుతీసుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రైతు కూలీ సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పీర్ల పైడి మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రారంభం కాబోతున్నది, రైతులు తమ పంట భూములను నమోదు చేసి విత్తనాలను విత్తుటకు సిద్ధంగా ఉండాలని కానీ ఈ వ్యవసాయసి దీని ప్రారంభంలోనే ప్రతి సంవత్సరం విత్తన వ్యాపారం కల్తీ చేసి రైతులను నిలువుగా ముందుతున్నారు. దానికి తోడు ఏ విత్తనంలో అయితే మంచి దిగుబడిస్తుందో ఆ విత్తనాల ప్యాకెట్లను బ్లాక్ మార్కెట్లకు తరలించి, ఉత్తమ కొరతను సృష్టించి, బ్లాక్ విత్తనాలు నమ్ముతూ రైతులను నిలువు దోపిడి జరుగుతుంది. ప్రధానంగా వరంగల్ జిల్లాలో వరంగల్ పట్టణం మరియు నర్సంపేట కేంద్రంగా చేసుకొని ఈ తెల్లారి వ్యాపారులు తమ వ్యాపారాన్ని మూడు పూలు ఆరు కాయల కొనసాగిస్తున్నారు. దీనికి వ్యవసాయ అధికారులు కూడా సరైన పర్యవేక్షణ కొనసాగించడం లేదు. కావున తమరు వెంటనే స్పందించి కల్తీ విత్తనాలు అరికట్టాలని, బ్లాక్ లో ఉండే విత్తన వ్యాపారంలో చట్టపరమైన తీసుకోవాలని, తెలంగాణ రైతు పులి సంఘం వరంగల్ జిల్లా కార్యవర్గం ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ బొౖర ఆనంద్, తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు భైరబోయిన ఐలయ్య, శివరాత్రి కుమార్ స్వామి, గంట శంకరన్న, తల్లి సమ్మన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఈరొజు అరుట్ల గ్రామంలో మన ఉరు మన బడి కార్యక్రమం కో ఆప్షన్ సలాం భాయ్



ముస్లిం సోదరులు అంత కలిసి అంబేద్కర్ చౌరస్తా లో మాట్లాడుతున్న మాజీ కో ఆప్షన్ సలాం భాయ్ పేరెంట్ కమిటీ కంబాలపల్లి భాస్కర్ పిల్లలందరిని ప్రయివేట్ స్కూల్ వద్దు ప్రబుత్వ స్కూల్ ముద్దు అని చెప్పడం జరిగింది రాష్ట్ర విద్య కమీషనర్ ఆరుట్ల గ్రామ స్కూల్ దత్తత తీసుకోని పది కోట్ల రూపాయలు సీసీ రోడ్డు ,కిచెన్ ,లైబ్రరీ ,వాలీబాల్ ,క్రికెట్ కోర్ట్ ,కోకో కోర్ట్ ,రెండు పెద్ద గేట్ లు స్కూల్ చుట్టూ మొక్క చెట్లను ఆహ్లాదా కారమైన ఒక ప్రవైట్ స్కూల్ దీటుగా స్కూల్ ని తీర్చుదిద్దాలని దృఢ సంకల్పం తో ప్రతి పేద పిల్లలను ప్రతి ఒక్కరు సమానంగా చదువు లో రాణించాలని రాష్ట్ర ముక్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకునూరు మురళి చైర్మన్ గారు నిర్ణయించడం జరిగింది ఆంధ్ర రాష్ట్రము లో ప్రబుత్వ స్కూల్ మన బడి అనే కార్యక్రమం చేసి ప్రతి ఒక్కరు ప్రభుత్వ స్కూల్ లో ప్రతి ఒక్కరు బాగా చదువుతున్నారు అంత కన్నా రెట్టింపు స్తానం లో అందరికంటే ముందు ఉండాలని మురళి సారు చేయడం హర్షణీయం ఈ కార్యక్రమము లో మాజీ కో ఆప్షన్ సలాం ఖాజా భాయ్ గాలిబ్ భాయ్ బాబు బహి షబ్బీర్ భాయ్ యూసఫ్ భాయ్ జంజీర్ భాయ్ పేరెంట్ కమిటీ %ఎష్ట్ర% శ్రీశైలం జిలాని అసిఫ్ సద్దాం ఖలీల్ జహీర్ పాల్గొంనారు

## ఈనాడు సీనియర్ రిపోర్టర్ ను పరామర్శించిన మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి



**తొవ్వ, ప్రతినిధి, దుగ్గొండి, మే23:**
దుగ్గొండి మండలం ఈనాడు సీరియల్ రిపోర్టర్ బైగాని వీరస్వామి అనారోగ్యంతో చికిత్స పొందుతుండగా వారి స్వగృహంలో పరామర్శించి వారి యొక్క ఆరోగ్య పరిస్థితిలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ కన్వీనర్, మాజీ మార్కెట్ చైర్మన్, మాజీ ఎంపీటీసీ, మండల పార్టీ ఉపాధ్యక్షులు, గ్రామ పార్టీ అధ్యక్షులు మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన చిలువేరు



**తొవ్వ,కేసముద్రం ,మే 23:**
కేసముద్రం మండలం కల్వల గ్రామానికి చెందిన మాందాటి కళావతి–వెంకట్రెడ్డిల కుమార్తె మనీషా రెడ్డి వివాహం పెళ్లి కుమారుడు రాఘవేంద్ర రెడ్డి వివాహానికి హాజరై, అదేవిధంగా కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన శారద–నాగేశ్వరరావు ల కుమారుడు సాయి కిరణ్ వివాహం పెళ్లి కుమార్తె మౌనికతో కేసముద్రం మున్సిపాలిటీ హరిహర గార్డెన్ లో జరగగా ఈ వివాహ మహోత్సవ వేడుకలకు గోపా డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ హాజరై నూతన వధూవరులను వారి దాంపత్య జీవితం నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆ దేవుడి ఆశీస్సులు వారిపై మెండుగా ఉండాలని వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు..ఈ కార్యక్రమంలోఎర్రం శెట్టి అశోక్,కొండేటి కళాధర్,వివో ఏలు తీగల సునీత,మేడి లక్ష్మి,లావణ్య, మాందాటి యాకూబ్ రెడ్డి,మనోజ్ కుమార్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## సిరిపురంలో ప్రజా వాటర్ ప్లాంటును మరమత్తు సిపిఎం



**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తోవ్వ ప్రతినిధి: మే 23**
సిరిపురం గ్రామ పంచాయంతి పరిధి ఎడో వార్డులో ఉన్న మంచినీటి ప్లాంటును మరమత్తు చేయించి ప్రజలకు అందుబాటులోకి తేవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బల్గురు అంజయ్య ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఎం సిరిపురం గ్రామ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీఓ యాకుబ్ నాయక్‌కు వినతి పత్రం అందజేసిన అనంతరం మాట్లాడుతూ గ్రామ ప్రజల ప్రయోజనార్థం ఎహ్.పి.సి.ఎల్ కంపెనీ వారి సహకారంతో నిర్మించిన వాటర్ ప్లాంట గత రెండు సంవత్సరాలుగా చెడిపోయి నిరూపయోగంగా మారడంతో ఏడవ వార్డు,పరిసర ప్రాంత ప్రజలు సుదూర ప్రాంతాలకు వెళ్లి నీటిని కొనుక్కొని తాగాల్సిన దుస్థితి ఏర్పడింది.వృద్ధులు, వికలాంగులు దూరం వెళ్లి నీరు తెచ్చుకునే పరిస్థితి లేక ఉప్పు నీటినే తాగాల్సి పరిస్థితి ఏర్పడిందని వెంటనే పంచాయతీ రాజ్ నుండి నిధులు విడుదల చేసి ప్లాంటును మరమత్తు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి అంబటి మల్లారెడ్డి, నాయకులుదోమలపల్లి నర్సింహా,మోటే స్వామీ, షరీఫ్, మిర్యాల నర్సింహా, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కోమరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గోదాసు పృథ్వీరాజ్




**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తోవ్వ ప్రతినిధి: మే 23**
తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాలు మరియు సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదినం సందర్భంగా శుక్రవారం హైదరాబాదులో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసి తెలంగాణ రాష్ట్ర మాజీ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గోదాసు పృధ్విరాజ్ పుష్పగుచ్చం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపీ మాలోత్ కవిత



**తొవ్వ ,కేసముద్రం, మే 23:**
కేసముద్రం మండలంలోని కల్వల గ్రామానికి చెందిన మాందాటి వెంకట్ రెడ్డి– కళావతి దంపతుల కుమార్తె మనీషా– రాఘవేందర్ రెడ్డిల వివాహ వేడుకలకు మహబూబాబాద్ మాజీ ఎంపీ, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు లింగాల పిచ్చయ్య ,ముత్యాల శివకుమార్, సింగంశెట్టి ఏకాంతం ,చీకటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## అంతిమయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్

**తొవ్వ,కేసముద్రం, మే 23:**
మండలంలోని నారాయణపురం శివారు పిట్ల తండకి ఎమ్మెల్యే పి ఆర్ ఓ గుగులోత్ నరేష్ మాతృమూర్తి అనారోగ్యంతో మృతి చెందగా విషయాన్ని తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ ఆమె పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు .అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగడ సానుభూతిని తెలిపి, ఎల్లవేళలా ఉంటానని మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, పిసిసి జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ గుగులోత్ వీరన్న, ధన్న సరి మాజీ ఉపసర్పంచ్ బానోత్ వెంకన్న , కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగీలాల్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి కోమటిరెడ్డి జన్మదిన వేడుకలు



**యాదాద్రి జిల్లా :రామన్నపేట: తోవ్వ ప్రతినిధి :మే 23**
రాష్ట్ర రోడ్లు భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం రామన్నపేట మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో సుభాష్ సెంటర్ లో వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ యొక్క సందర్భంలో కేక్ కట్ చేసి కార్యకర్తలకు మితాయి పంపిణీ చేసి ,సంబరాలు చేసుకోవడం జరిగింది. అదేవిధంగా స్థానిక ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు రామన్నపేట వలిగొండ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సీరిగిరెడ్డి మల్లారెడ్డి మరియు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్ ,జిల్లా కాంగ్రెస్ నాయకులు పున్న రమేష్ , జినుకల ప్రభాకర్, వనం చంద్రశేఖర్, దొమ్మాటి లింగారెడ్డి ,వెల్లంకి గ్రామ శాఖ అధ్యక్షులు ఐటిపాముల పెద్దులు, సూరారం గ్రామ శాఖ అధ్యక్షులు సైదులు యాదవ్, గంపల రామచంద్రారెడ్డి, అయ్యారపు నర్సిరెడ్డి, గురిజాల అంజిరెడ్డి, ఎండి రేహాన్, అక్రమ్, సాగర్ సైదులు యాదవ్ , నాసర్ కుమార్ కోట సుధాకర్, కేశవదాసు వెంకటేశం, జిఎస్ యాదవ్, కొత్త పెళ్లి అబ్రహం కుమార్, ఎండి రిజ్వాన్ ,లే%శీ%కల ప్రవీణ్, మేడి సాయిలు, వెంకటేశం, పెద్దగోని వెంకటేశం, అమర్ ,దాసిరెడ్డి వెంకటరమణారెడ్డి, కొమ్ము శేఖర్ ,గుజ్జుల ప్రసాద్, మెట్టు శంకరయ్య ,గోసుల ప్రసాద్, లవణం సాయి, రాజు,గురుకు శివ పాల్గొన్నారు.

## రాయితీపై జీలుగు విత్తనాలు విక్రయానికి సిద్ధం



**తొవ్వ, నర్సింహులపేట, మే. 23**
మండలకేంద్రం లోని ఆగ్రో రైతు సేవ కేంద్రం, మరియు ఆగ్రో సేవ కేంద్రం, జయపురం నందు సబ్సిడీపై జీలుగు విత్తనాలు విక్రయానికి సిద్ధంగా ఉన్నాయని న్నాయని మండల వ్యవసాయ అధికారి గంధం వినయ్ కుమార్ తెలిపారు. 30 కేజీల బస్తా రూపాయలు 2137/-. ఒక బస్తా రెండున్నర ఎకరాలకు సరిపోతుందని అన్నారు. జీలుగు విత్తనాలు కావలసిన రైతులు ఆధార్ కార్డు జిరాక్స్ మరియు పట్టా దారు పాస్ పుస్తకం జిరాక్స్ లతో సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులును సంప్రదించగలరని అన్నారు. మన మండలంలో అగ్రో రైతు సేవా కేంద్రం, జయపురం మరియు ఆగ్రో రైతు సేవా కేంద్రం, నర్సింహులపేట నందు మాత్రమే సబ్సిడీ పై జిలుగు విత్తనాలు లభిస్తాయని అన్నారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**తొవ్వ, నర్సింహులపేట. మే. 23**
మండలం లోని పెద్ద నాగారం స్టేజి గ్రామపంచాయతీలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చెక్కులను పంపిణీ చేశారు. శుక్రవారం గ్రామంలోని విజ్ఞాన్ స్కూల్ దగ్గర్లో గ్రామ పార్టీ అధ్యక్షులు రమేష్ అధ్యక్షతన డోర్నకల్ శాసనసభ్యులు రామచంద్రనాయక్ ఆదేశాలను సారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుజినుకల రమేష్ సూచన మేరకు బాధితులు అసనాబాధ రమేష్ యశోద లకు చెక్కులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా గ్రామ పార్టీ అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రతి పేద కుటుంబానికి అండగా నిలిచి ఉంటుందని వారు తెలిపారు గ్రామాన్ని మరింత అభివృద్ధి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో చేస్తామని భరోసా కల్పించారు. ఇప్పటికే గ్రామాన్ని అనేక రకాల అభివృద్ధి చేశామని మరికొద్ది రోజుల్లోనే పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మాజీ సర్పంచ్ బబ్బ సోమిరెడ్డి మాజీ ఉపసర్పంచ్ కొమ్ము అనిల్ కాంగ్రెస్ నాయకులు బొబ్బ అశోక్ రెడ్డి మోహిన్ రెడ్డి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు


## అన్న ప్రాసన రోజున చిన్నారిని ఆశీర్వదించిన డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యానాయక్



**తొవ్వ, నర్సింహులపేట, మే. 23**
దంతాలపల్లి మండలం బిఆర్ఎస్ పార్టీ ఎస్ సి సెల్ అధ్యక్షులు కుమ్మరికుంట్ల గ్రామానికి చెందిన మద్దిరాల వీరస్వామి-మల్లికాంబ దంపతుల కుమారుడు మద్దిరాల అఖిల్-అరుణ దంపతుల ల కుమార్తె హాన్విక అన్నప్రాసనకార్యక్రమం శుక్రవారం నర్సింహులపేట శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయం లో జరిగినది. ఇట్టి కార్యక్రమానికి డోర్నకల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యానాయక్ హాజరై చిన్నారిని ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఆయన వెంట మాజీ ఎం పి పి ఓలాద్రి ఉమా-మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ శైలజా-వెంకట్ రెడ్డి, వేణు, తండ రాములు, పులుసు చంద్రమౌళి, బొజ్జన్నపేట మాజీ ఎంపిటిసి అనిల్, శామకూరి వెంకన్న, రాచకొండ రామూర్తి. మంగి రామూర్ధి. కన్న అంతయ్య. చిన్న గూడూరు ఎస్ సి సెల్ అధ్యక్షులు చాగంటి శ్రీనివాస్ దూరు పరుశరాములు. సురేష్ తదితరులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.

## బిజెపి పార్టీ బయ్యారం మండల కమిటీ ఏర్పాటు

**-మండల అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్**



**బయ్యారం,తోవ్వ,మే 23.**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మహబూబాద్ జిల్లా అధ్యక్షులు వల్లభ వెంకటేశ్వర్లు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్చార్జి యాప సీతయ్య, మండల ప్రబారి విమల్ జైన్ ఆదేశానుసారంగా బయ్యారం మండల బిజెపి పార్టీ మండల కమిటీని మండల అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్ కమిటీని శుక్రవారం ప్రకటించారు. మండల కేంద్రంలో మండల కమిటీని ఏర్పాటు చేసి నియామక ఉత్తర్వులను కమిటీ సభ్యలకు అందజేయడం జరిగిందని తెలిపారు.పార్టీ మండల ఉపాధ్యక్షులుగా బానోతు రమేష్,పోలేబోయిన నరేష్,నద్దునూరి మంగమ్మ ,జెర్రిపోతుల శ్రీనివాస్,పార్టీ ప్రధాన కార్యదర్శిగా తుమ్మల శ్రీనివాస్,ఊకే రామ్మూర్తి కార్యదర్శులుగా సువర్ణపాక విజయ, దేరంగుల రాంబాబు,ఆదేపు జై ప్రసాద్, బొల్లి రామ్మూర్తి, కోశాధికారిగా దాసరి క్రాంతి తో పాటు 34 మంది కార్యవర్గ సభ్యులతో మండల కమిటీని ఏర్పాటు చేసి వారికి నియామక ఉత్తర్వులను అందజేసినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు నంబూరి రామకృష్ణ,మహబూబాబాద్ జిల్లా మాజీ అధ్యక్షుడు యలమంచిలి వెంకటేశ్వరరావు,పార్టీ జిల్లా కౌన్సిల్ మెంబర్ మోకాళ్ళ విశ్వేశ్వరరావు,,ప్రధాన కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్,ఊకే రామ్మూర్తి ఆదపు జయ దాసరి దాసరి క్రాంతి కుమార్,కురియాల చంద్రయ్య,బత్తుల వీరస్వామి,ఆకుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# బాయ్స్ హాస్టల్ నిర్మాణానికి స్థల పరిశీలన



**బయ్యారం,తోవ్వ, మే 23.**
ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య కృషితో బయ్యారం సింగల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి సహకారంతో రెండు కోట్ల నలభై రెండు లక్షలు నిధులతో గంధంపల్లి-కొత్తపేట గ్రామంలో బాయ్స్ హాస్టల్ మంజూరైనది ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ గారి ఆధ్వర్యంలో స్థానిక జెడ్ పి ఎస్ ఎస్ ప్రభుత్వ పాఠశాలలో నూతన హాస్టల్ నిర్మాణానికి స్థల పరిశీలన చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ అతి త్వరలోనే ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య తో శంకుస్థాపన చేపించి నిర్మాణ పనులు ప్రారంభించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ జూలకంటి సీతారాం రెడ్డి, గ్రామ అధ్యక్షులు కారు బోతుల రామ్మూర్తి, మాజీ వార్డ్ మెంబర్ చల్లా సురేష్, ధనసరి వీరభద్రం, పుల్లూరి బాలరాజు, గట్టు శ్రీను, బుర్ర దుర్గారావు, కడియాల వెంకట రామయ్య, బొమ్మ కంటి రాంబాబు, అన్నపూర్ణ, దేశిని రాంబాబు, పసుపులేటి సతీష్,భూక్యా బాలకృష్ణ, ఉన్నం రామయ్య, దార రఘుపతి, భూక్యా సతీష్, శివ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ అనుమతులు లేని విత్తనాలు విక్రయిస్తే

# షాపుల లైసెన్స్ రద్దు చేస్తాం

**మండల వ్యవసాయ అధికారి ఎస్.కె యాస్మిన్**



**తొవ్వ, నెల్లికుదురు, మే 23**
ప్రభుత్వ అనుమతులు లేని నకిలీ విత్తనాలను విక్రయిస్తే విత్తన షాపుల లైసెన్సులు రద్దు చేస్తామని మండల వ్యవసాయ అధికారిని ఎస్.కె యాస్మిన్ విత్తన డీలర్లను హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రంలోని విత్తన షాపులను స్థానిక ఎస్సై చిర్రా రమేష్ బాబుతో కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు స్టాకు వివరాల రిజిస్టరు, ధర లనమోదు పట్టిక, విత్తనాల కంపెనీ వివరాలు, బిల్లుల నమోదు ప్రక్రియ తదితర వివరాలను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ నకిలీ విత్తనాలు రైతులకు విక్రయించినట్లయితే పీడీ యాక్ట్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రతిరోజు ధరల వివరాలు స్టాకు వివరాలను స్టాక్ బోర్డులో పెట్టాలన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా షాపులను నడిపితే కఠిన చర్యలు తప్పవు అన్నారు. ఈ తనిఖీలో ప్రొబేషనరీ ఎస్సై రామకృష్ణ షాప్‌ల యజమానులు తదితరులున్నారు.

## నూతన ఆర్ఐ రామకృష్ణకు శుభాకాంక్షలు తెలిపిన మాల మహానాడు నేతలు



**తొవ్వ, నెల్లికుదురు, మే 23**
మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో నూతనంగా రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన రామకృష్ణకు జాతీయ మాల మహానాడు మండల అధ్యక్షులు కారం ప్రశాంత్, అద్దంకి యువసేన మండల అధ్యక్షులు బాణాల సంజీవ లతోపాటు మాల మహానాడు నేతలు శుక్రవారం కార్యాలయంలో కలిసి పూల బొకే అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని బడుగు బలహీన వర్గాలైన మాలల భూ సమస్యల పరిష్కారం కోసం తమ వంతు కృషి చేయాలి కోరారు. విధి నిర్వహణలో మాల మహానాడు సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. ఆయనను కలిసిన వారిలో మండల నాయకులు గార అమీన్, బాణాల వీరన్న, బింగి సురేష్ తదితరులు ఉన్నారు.

# ఆలేరు చెరువు మరమ్మత్తు పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్**



**తొవ్వ, నెల్లికుదురు, మే 23**
మండలంలోని ఆలేరు పెద్ద చెరువు మరమ్మత్తు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన మండలంలోని ఆలేరు పెద్ద చెరువును సందర్శించి జిల్లా ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని సత్యపాల్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ జేల్లా వెంకటేష్, లతో కలిసి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎలాంటి భయాందోళనలకు గురి కావద్దని, త్వరగా గండి పూడ్చే దిశగా అధికారులు పనిచేస్తున్నారని. పది రోజుల్లో పనులు పూర్తి చేస్తారని తెలిపారు. లేనట్లయితే కాంట్రాక్టర్ పై శాఖా పరమైన చర్యలు తప్పవు అన్నారు. అదేవిధంగా మండలంలోని రావిరాల రాజుల కొత్తపల్లి చెరువులకు నిధులు మంజూరు అయ్యాయని పరిపాలన అనుమతులు అందగానే పనులు ప్రారంభం అవుతాయని తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ప్రభుత్వానికి ప్రజలు అండదండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్, స్థానిక గ్రామ శాఖ అధ్యక్షులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాలేరు మల్లేశం, నాయకులు కొప్పు శ్రీను, తదితరులున్నారు.

## మంత్రి శ్రీధర్ బాబుకు తెలంగాణ ఫోరం ఆహ్వానం




**మంథని మే - 23**
తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో మే 28న పెద్దపల్లి లో తలపెట్టిన సభకు హాజరుకావాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబును తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు ఆహ్వానించారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు గుండేటి ఐలయ్య యాదవ్ ధన్వాడలో మంత్రి శ్రీధర్ బాబును కలిసి ఈ నెల 28న పెద్దపల్లి జిల్లా కేంద్రం లోని గార్డెన్ లో తెలంగాణ ఉద్యమకారులకు ఘన సన్మాన కార్యక్రమం ఉందని తమరు తప్పక రావాలని ఆహ్వానించారు. అలాగే జిల్లా లోని ఉద్యమకారులు స్వచ్ఛందంగా తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు మంథని విజయకుమార్, నూనె రాజేశం, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం దేవేందర్, మంథని డివిజన్ కన్వీనర్ గోగుల రాజు రెడ్డి, మంథని మండల అధ్యక్షులు కాసిపేట సాంబయ్య, మండల ప్రధాన కార్యదర్శి జాడి జంపయ్య, కార్యదర్శి పల్లె రాజయ్య, మండల ఉపాధ్యక్షులు రోడ్డు లింగయ్య, మండల ఉపాధ్యక్షులు కండేల సమ్మయ్య లు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందుతున్న అధికారికి ఘనంగా సన్మానం



**మందమర్రి టౌన్ మే 23**
సింగరేణి సంస్థలో సివిల్ జిఎంగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న సూర్యనారాయణను మందమర్రి ఎల్లందు క్లబ్బులో సివిల్ కాంట్రాక్ట్ అసోసియేషన్ వారు శాలువా కప్పి శుక్రవారం ఘనంగా సన్మానించారు. దీనికి ముఖ్య అతిథులుగా జనరల్ మేనేజర్ దేవేందర్ హాజరైనారు. అనంతరం వారు మాట్లాడుతూ సివిల్ జిఎం సూర్యన రాయణ చేసిన సేవలను కొనియాడారు. క్రమశిక్షణతో, స్నేహపూర్వకంగా మెదిలి అందరి మన్ననలను పొందారన్నారు. పదవి విరమణ అనేది అనివార్యమని, ప్రతిఒక్కరూ పదవీ విరమణ పొందుతారని వారి భావిజీవితం సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం నవీన్,ఎస్ ఈ సివిల్ రాము , ఎస్ఇ సివిల్ జయ ప్రకాష్ ,డివైసివిల్ శ్రీధర్ , జేఈ దేవకుమార్ , కాంట్రాక్టర్ అసోసియేషన్ అధ్యక్షులు బి నాగమల్లేష్, ప్రధాన కార్యదర్శి బి చంద్రశేఖర్,కోశాధికారి సిహెచ్ శ్రీనివాస్, రవీందర్, కుమారస్వామి ,కోటయ్య,ప్రభాకర్, రాజ్ కుమార్, సదానందం,వెంకటేశ్వర్ రెడ్డి,రమేష్,రాజేష్ కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146

**విలేకరులు కావలెను**
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తొవ్వ దినపత్రిక లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన
జిల్లా బ్యూరో చీఫ్‌లు జిల్లా స్టాఫ్ రిపోర్టర్‌లు
నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు మండల రిపోర్టర్‌లు
సంప్రదించవలసిన ఫోన్ నెంబరు :
8328649322, 9398236146.

శనివారం 24 మే 2025 పేజీలు 2

తొవ్వ
సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

## కేసీఆరే మా నాయకుడు : ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్ మే 23: 'కేసీఆరే మా నాయకుడు.. ఆయన నాయకత్వంలోనే ముందుకు సాగుతాం' అని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టంచేశారు. ఆమె రాసినట్టుగా చెప్తున్న లేఖపై కొన్ని రోజులుగా మీడియాలో జరుగుతున్న చర్చకు కవిత స్వయంగా తెరదించారు. పార్టీలో ఎలాంటి గందరగోళమూ లేదని నొక్కి చెప్పారు. తెలంగాణకు కాంగ్రెస్, బీజేపీ చేసిందేమీ లేదని నిప్పులు చెరిగారు. ఈ నెల 16న అమెరికా పర్యటనకు వెళ్లిన కవిత శుక్రవారం హైదరాబాద్ చేరుకున్నారు. విమానాశ్రయంలో తెలంగాణ జాగృతి శ్రేణులు కవితకు ఘన స్వాగతం పలికాయి. ఈ సందర్భంగా విమానాశ్రయం బయట ఆమె మీడియాతో మాట్లాడారు. 'కేసీఆర్ మా దేవుడు. ఆయన నాయకత్వమే తెలంగాణకు రక్ష. వ్యక్తిగతంగా నాకు ఎలాంటి ఎజెండా లేదన్నారు.

# నిబంధనలు బేఖాతరు

జగిత్యాల, మే 23: జిల్లాలోని పలు ప్రైవేటు పాఠశాలలు నిబంధనలను గాలికి వదిలేస్తున్నాయి. ప్రైవేటు, కార్పొరేటు పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ లేకుండా పోయింది. పాఠశాలల్లో యూనిఫాంలు, పుస్తకాల అమ్మకాల నిషేధంపై ప్రభుత్వ ఆదేశాలు అమలు కావడం లేదు. పలు పాఠశాలల్లో ప్రతి సంవత్సరం యూనిఫాంలు, టై, బెల్టులు, పుస్తకాలను సైతం అధిక ధరలకు విక్రయిస్తున్నారు. ఇవి విద్యార్థుల తల్లిదండ్రులకు ?భారంగా మారుతున్నాయి. కేవలం ఇరవై శాతం లోపు పాఠశాలలు మాత్రమే రూల్స్ పాటిస్తున్నాయి. ప్రధాన రహదారుల పక్కనే కొనసాగుతున్న స్కూళ్లకు ప్రహరీ లేకున్నా ట్రాఫిక్ నో ఆబ్జెక్షన్ సర్టిఫికెట్లు ఇస్తున్నారన్న ఆరోపణలున్నాయి. జిల్లాలో చాలా పాఠశాలల్లో ఆట స్థలం లేదు. కొన్ని పాఠశాలల్లో ఆట స్థలం ఉన్నా పీఈటీలు లేరు. పలు పాఠశాలలు అనుమతుల సమయంలో బీఈడీ, పీజీ సర్టిఫికెట్లు ఉన్న వారిని చూపించి అర్హత లేని వారితో పాఠాలు చెప్పిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. చాలా పాఠశాలలు నిబంధనలు పాటించనప్పటికీ విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు.




### జిల్లాలో ప్రైవేటు పాఠశాలల పరిస్థితి ఇలా..

జిల్లా వ్యాప్తంగా 293 వివిధ ప్రైవేటు పాఠశాలలున్నాయి. ఇందులో 15 ప్రాథమిక పాఠశాలలు, 149 ప్రాథమికోన్నత పాఠశాలలు, 129 ఉన్నత పాఠశాలలున్నాయి. వీటిల్లో సుమారు 68,019 మంది విద్యార్థులు అభ్యసిస్తున్నారు. ఇందులో ప్రాథమిక పాఠశాలల్లో 3,072 మంది, ప్రాథమికోన్నత పాఠశాలల్లో 16,996 మంది, ఉన్నత పాఠశాలల్లో 47,951 మంది విద్యను అభ్యసిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు పాఠశాలల్లో 3,257 మంది ఉపాధ్యాయులు పనిచేస్తుండగా ఇందులో ప్రాథమిక పాఠశాలల్లో 146 మంది, ప్రాథమికోన్నత పాఠశాలల్లో 1,036 మంది, ఉన్నత పాఠశాలల్లో 2,075 మంది ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నట్లు విద్యాశాఖ రికార్డులు తెలుపుతున్నాయి.

జిల్లాలో ప్రతీయేటా పలు ప్రైవేటు పాఠశాలలు ఎటువంటి అనుమతి లేకుండా హాస్టల్స్‌ను నిర్వహిస్తున్నారు. హాస్టల్ పేరుతో అదనపు ఫీజులను గుంజుతున్నాయి. ఎటువంటి సౌకర్యాలు లేని భవనాల్లో హాస్టల్స్ నిర్వహిస్తుండడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. జిల్లాలో చాలా పాఠశాలలకు రెసిడెన్షియల్ అనుమతి లేనట్లు తెలుస్తోంది. జిల్లా వ్యాప్తంగా సుమారు 80 వరకు రెసిడెన్షియల్ పాఠశాలలున్నట్లు అంచనా. నాణ్యమైన భోజనం, వైద్యం, రక్షణ తదితర వసతులను కల్పించాల్సి ఉన్నప్పటికీ యాజమాన్యాలు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలున్నాయి.

# అత్యాధునిక వైద్యానికి కేరాఫ్ ప్రభుత్వాసుపత్రులు

- ప్రైవేట్ కు దీటుగా అత్యుత్తమ వైద్య సేవలు అందించండి..
- మంచి పేరు తీసుకురండి..శుక్రవారం సభ రిపోర్టులు గ్రామపంచాయతీల వారీగా సేకరించండి...
- తద్వారా తొలి దశలోనేవ్యాధుల నియంత్రణ...
- ప్రభుత్వ ఆసుపత్రిల్లో డెలివరీలపై ప్రత్యేక దృష్టి సారించండి : జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్ మే 23: ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు వీటిని వినియోగించుకునేలా వైద్యాధికారులు విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. ప్రైవేట్ ఆస్పత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యుత్తమైన వైద్య సేవలు అందించాలని మెడికల్ ఆఫీసర్లకు సూచించారు. తద్వారా మంచి పేరు తీసుకురావాలని, ప్రభుత్వాసుపత్రులపై గౌరవం పెంచాలని పేర్కొన్నారు.శుక్రవారం సాయంత్రం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో పీహెచ్సీల మెడికల్ ఆఫీసర్లు, వివిధ విభాగాల ప్రోగ్రాం ఆఫీసర్లతో వైద్యశాఖ పనితీరు.మాతా శిశు సంక్షేమానికి తీసుకుంటున్న చర్యలపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారిగా పనితీరును అడిగి తెలుసుకున్నారు.

అత్యుత్తమ వైద్య సేవలు,డెలివరీల ప్రోత్సాహం,అసంక్రమిత వ్యాధుల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు.. ప్రజలకు ఏ రకంగా వైద్య సేవలు అందిస్తే ఆదరణ లభిస్తుందో. అన్న అంశాలపై జిల్లా కలెక్టర్ కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైద్యానికి నిలయాలు ప్రభుత్వ ఆస్పత్రులు అనీ, వాటిని ఇంటిని చూసుకున్నట్లు పరిశుభ్రంగా ఉంచుకోవాలనీ పేర్కొన్నారు.ఆస్పత్రులు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు వస్తారని చెప్పారు.

# క్వార్టర్ల కేటాయింపులో పారదర్శకతపై అనుమానాలు

**- కౌన్సిలింగ్ వల్లే కేటాయింపులన్న నమ్మకం లేదని కార్మికుల వాదన**

**రామగిరి, మే 23**

సింగరేణి సంస్థ రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ పరిధిలో ఉద్యోగుల క్వార్టర్ కేటాయింపు ప్రక్రియపై మరోసారి అనుమానాలు నెలకొన్నాయి. శుక్రవారం జరిగిన కౌన్సిలింగ్‌కు 171 ఖాళీ క్వార్టర్లకు, 66 మంది దరఖాస్తు చేసుకున్నప్పటికీ, కేవలం 19 మంది మాత్రమే హాజరయ్యారు. ఇందులో 18 మందికే క్వార్టర్లు కేటాయించగా, మిగతావారు ఎందుకు హాజరుకాలేకపోయారన్నది ఆసక్తికరమైన చర్చకు దారి తీస్తోంది. కౌన్సిలింగ్‌కు హాజరయ్యే వారికే క్వార్టర్లు కేటాయిస్తారన్న నిబంధన ఉండగా, అసలు దరఖాస్తుదారులు ఎందుకు దూరంగా ఉన్నారు? ఈ ప్రశ్నకు సమాధానం వెలుగు చూడకపోతుండటం ఉద్యోగుల్లో అనేక అనుమానాలకు దారితీస్తోంది. పలువురు కార్మికు "బహుశా కౌన్సిలింగ్‌కు హాజరుకాకుండానే క్వార్టర్ కేటాయింపులు జరిగే మరో వ్యవస్థ యదాస్తితిలో ఉండొచ్చన్న సందేహం తలెత్తుతోందనీ, అందుకే కౌన్సిలింగ్ నామమాత్రంగా మిగిలిపోతుందని పలువురు కార్మికులు తమ ఆసానాన్ని వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా "ముందస్తుగా ఎవరికివ్వాలో నిర్ణయాలు తీసుకొని ఉంటారన్న భావన వల్లే, హాజరులో ఆసక్తి తగ్గిపోతుందని బాహటంగానే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇది కేవలం వాదనకే పరిమితమా? లేక కేటాయింపు విధానంలో నమ్మకాన్ని కోల్పోయిన కార్మికుల అభిప్రాయాలకు నిదర్శనమా? అన్నది


శుక్రవారం క్వార్టర్ల కౌన్సిలింగ్ నిర్వహిస్తున్న అధికారులు

తేలాల్సి ఉంది. ప్రస్తుతం 171 ఖాళీ క్వార్టర్లు ఉండగా, వాటిలో కేవలం 18 మందికే కేటాయింపులు జరగడం, మిగతావి ఇంకా యథాతథంగా ఉండిపోవడం, అవసరమైన ఉద్యోగులకు ఆ అవకాశం ఎందుకు అందడంలేదన్న దిశగా సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలో, కేటాయింపులో నైతిక స్పష్టత, ప్రక్రియలో పారదర్శకత, సమాచారం పంపిణీలో సమర్ధత ౖ అన్నీ అధికార యంత్రాంగం సమర్థించాల్సిన అంశాలుగా ముందుకొస్తున్నాయి. ఈ అంశాలపై స్పష్టత ఇవ్వకపోతే, విధానం పట్ల కార్మికుల, విశ్వాసం మరింతంగా దెబ్బతినే ప్రమాదం ఉందని పరిశీలకులు హెచ్చరిస్తున్నారు.

# సిరిసేడు లో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

**రైతులకు వివిధ పంటలపై అవగాహన సదస్సు**

**ఇల్లందకుంట,మే23**

ఇల్లందకుంట మండలం సిరిసేడు లోని రైతువేదిక లో శుక్రవారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు మండల వ్యవసాయ విస్తరణ అధికారి మమత ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా ఉద్యానవన అధికారి శ్రీనివాస రావు, ఉద్యానవన అధికారి మంజువాని, జమ్మికుంట అగ్రికల్చర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మండల వ్యవసాయ అధికారి సూర్యనారాయణ మాట్లాడుతూ... యూరియా వాడకం తగ్గింపు, రసాయనాల వాడకం, సాగు నీటి ఆదా, పంటల మార్పిడి, చెట్లను పెంపకంపై అవగాహన కల్పించారు.. రైతాంగం ఎదుర్కొంటున్న పలు సవాళ్లకు సూచనలు, సూచనలు అందించారు. పామ్ ఆయిల్ సాగు ద్వారా ఉండే లాభాలు రైతులకు అయ్యే పెట్టుబడి వివరాలను తెలిపారు. కూరగాయల సాగులో మెలకువలు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వివిధ పంటలకు



ఎలాంటి సబ్సిడీలు అందిస్తున్నారో రైతులకు వివరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా రైతులు జూన్ 6 లోపు నమోదు చేసుకోవాలని సూచించారు...ఈ కార్యక్రమానికి సిరిసేడు,మర్రివానిపల్లి,భోగంపాడు,పాతర్లపల్లి గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## సిసి రోడ్లు డ్రైనేజీలకు 51 లక్షల రూపాయలు మంజూరు

**రాయికల్ మే 23**

అల్లిపూర్ గ్రామంలో ఎన్నో ఏళ్ల నుంచి వర్షాలు పడితే నడవలేని స్థితిలో రోడ్లు ఉండడంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. గ్రామస్తులు ఎన్నోసార్లు అధికారులకు నాయకులను విన్నవించుకున్న స్పందన లేకపోవడంతో గ్రామస్తులు రాయికల్ మండల మాజి కో అప్షన్ మెంబర్ యం.ఏ.మోఖీద్ దృష్టికి తీసుకెళ్లగా మోఖీద్ గ్రామంలోని పలు విధులలో ఉన్న ప్రధాన రహదారుల మరియు డ్రైనేజీల సమస్యలను ఎమ్మెల్యే తో వివరించగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వెంటనే స్పందించి 41 లక్షల రూపాయలు సీసీ రోడ్లకు 10 లక్షల రూపాయలు డ్రైనేజీలకు నిధులు మంజూరు చేసారు మంజూరు అయిన పనులు మోఖీద్ ఆధ్వర్యంలో దాదాపు 26 లక్షల రూపాయల పనులు పూర్తి అయ్యాయి మాజీ మండల కో ఆప్షన్ మెంబర్ మోఖీద్ మాట్లాడుతూ అల్లిపూర్ గ్రామన్ని ఎమ్మెల్యే సహకారంతో మరింత అభివృద్ధి చేసుకుంటాం ప్రజలకు ఉన్న సమస్యలను తెలుసుకొని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



సహకారంతో పరిష్కరించుకుంటాం అలాగే అభివృద్ధిలో ముందుంటాం మిగిలిన పనులు త్వరలో ఎమ్మెల్యే ప్రారంభిస్తారు అన్నారు. గ్రామస్తులు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను అభినందిస్తున్నారు డాక్టర్ సంజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీలో సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి చేయడమే వారి లక్ష్యం అని చాల సార్లు చెప్పారు అన్న విదంగా పనులు కూడా జరుగుతున్నాయి అని గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు. అలాగే గ్రామ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి స్వయానా దగ్గరుండి పనులను చేయిస్తున్న మోఖీద్ కు అభినందిస్తూ హర్షిస్తున్నారు. గ్రామంలో యువకులు సీసీ రోడ్డు ఫోటోలను వాట్సాప్ గ్రూపులలో రోడ్డుకు ముందు రోడ్డు వేసిన తర్వాత ఫోటోలను పెట్టు సంతోషాన్ని వ్యక్తం చేస్తు వారి యొక్క ఫోన్లలో స్టేటస్ పెడుతున్నారు అల్లీపూర్ గ్రామాన్ని అభివృద్ధి చేస్తున్న ఏమ్మెల్యే సంజయ్ కుమార్ కు సహకరిస్తున్న మోఖీద్ కు గ్రామ ప్రజలు యువకులు నాయకులు అభినందిస్తున్నారు.

## రిసెప్షన్ వేడుకలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి



**కొనరావుపేట: మే.23**

మండల కేంద్రంలోని సుద్దాల గ్రామానికి చెందిన బుర్ర శ్రీకాంత్ రిసెప్షన్ కు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు అతని వెంట ఉప్పుల శంకర్ కచ్చకాయల మహేష్ రాజయ్య భాస్కర్ జగన్ మల్లేశం సాయి తదితరులు ఉన్నారుద

## మహిళా అదృశ్యం.. మిస్సింగ్ కేసు నమోదు

**కరీంనగర్ క్రైం,మే 23**

కరీంనగర్ కిసాన్ నగర్ కు చెందిన ఓ మహిళ అదృశ్యమయిన సంఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది. త్రీటౌన్ సీఐ జాన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ కిసాన్ నగర్ కు చెందిన చెల్లోజు మమత(36) మే 22వ తేదీన ఇంట్లో నుండి ఎవరికి చెప్పకుండా వెళ్ళిపోయింది,మహిళా భర్త గంగా చారి,కుటుంబ సభ్యులు ఎంత వెతికిన కనిపించలేదు,దీంతో కరీంనగర్ 3టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు,మహిళా ఇంట్లో నుండి వెళ్ళినప్పుడు మెరూన్ కలర్ చీర ధరించి వుందని ఎత్తు 5'2' ఉంటుందని తెలిపారు,ఎవరికి అయినా తప్పిపోయిన మహిళ కనిపిస్తే కరీంనగర్ త్రీటౌన్ పోలీస్ స్టేషన్ లో తెలపగలరని సీఐ అన్నారు,

## అంగన్వాడీ భవన నిర్మాణానికి భూమి పూజ

**ఇల్లందకుంట, మే23 :**

ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు అంగన్వాడి సెంటర్ -1 కి భవన నిర్మాణానికి అధికారులు శుక్రవారం భూమి పూజ నిర్వహించారు.. అంగన్వాడి పాఠశాల ప్రారంభం నుండి సొంత భవనం లేక ప్రభుత్వ పాఠశాలలో ఒక గదిని కేటాయించగా అందులోనే అంగన్వాడి విద్యార్థులకు



విద్యాబోధన సరైన సౌకర్యాలు లేక ఇబ్బంది పడడంతో అంగన్వాడీ టీచర్ రాజమణి సూచన మేరకు ప్రభుత్వం మంజూరు చేసిన భవనాన్ని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో 12 లక్షల వ్యయంతో నిర్మించడానికి నిధులు కేటాయించడం తో భవన నిర్మాణ కార్యకలాపాలు ప్రారంభించారు.. ఈ భూమి పూజలో ఇల్లందకుంట ఎంపీడీవో పుల్లయ్య, సిరిసేడు గ్రామపంచాయతీ ప్రత్యేక పాలన అధికారి శ్రీనివాసరావు, అంగన్వాడి సూపర్వైజర్ జ్యోతి, డి ఈ శ్రీకాంత్, ఏఈ శివ కుమార్, అంగన్వాడీ టీచర్ రాజమణి,సరితా, మాజీ సొసైటీ చైర్మన్ బీనవేని మహిపాల్, రామకృష్ణ, కారోబార్ రాంబాబు పాల్గొన్నారు..

## తాబేలు ఆకారంలో పులగంధ

**జగిత్యాల, మే 23**

జగిత్యాల పట్టణంలోని తులసి నగర్ కు చెందిన సిరికొండ విష్ణు స్థానిక రైతుబజార్ కు వెళ్లి కూరగాయలు కొనుగోలు చేయగా తాబేలు ఆకారంలో ఉన్న పులగంధ చూసి ఆశ్చర్యానికి గురయ్యారని మా ప్రతినిధికి తెలిపారు. ఈ తాబేలు ఆకారంలో పులగంధ కట్ చేసి కూర చేసుకుందాం అంటే మనసు ఒప్పక అలాగే ఉంచాను అని తెలిపారు. అపర ఏకాదశి సందర్భంగా విష్ణు మూర్తి ప్రీతి ప్రత్యమైన తాబేలు ఆకారం లభించడం మాకు అదృష్టం అని చెప్పి సంతోషాన్ని వ్యక్తపరిచాడు.

